**పల్లవి :**

కోవిల పలుకదు కొమ్మావి లతల
దైవిక మిదివో తలకిందాయె

**చరణాలు :**

ఇటునిటు యినుడిదె యెండలు కాసె
పటుగతి గిరుల నభములందు
అటువలె కప్పిన అంధకార మిదె
నిటలపుటలుకల నిక్కములాయె

వెగటున తోటలు వెన్నెల గాసీ
ఒగి కలువకొలకులుబ్బగను
అగపడి అటువలెనైనా చెలి నీ
మొగమున కోపము ముచ్చటలాయె

సొరిది నలుగడల చుక్కలు గాసీ
నరుదుగ నేనిట్లయినాను
తిరువేంకటగిరి దేవుని కౌగిట
కరుణ మన్మథగ్రహణంబాయె

*(V-44)*